RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 13 మార్చి 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 276 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## మన నిపుణులకు విదేశాల్లో ఫుల్ డిమాండ్

- భారత్‌కు మూడో ర్యాంకు!
- ప్రపంచవ్యాప్త విదేశీ నియామకాల్లో భారత్‌కు మూడో స్థానం
- ప్రపంచంలోని ఏఐ ట్రైనర్లలో 7.2 శాతం భారతీయులే
- అమెరికా తర్వాత అతిపెద్ద టాలెంట్ బేస్‌గా నిలిచిన ఇండియా
- భారత నిపుణుల కోసం యూఎస్, యూకే, ఆస్ట్రేలియా పోటీ
- భారత్‌లో ఏఐ ట్రైనర్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లు

## విచారణ కొనసాగించాల్సిన

# అవసరం లేదు

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో విచారణ ముగించిన సుప్రీంకోర్టు
- బీఆర్ఎస్ పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ప్రకటించిన ధర్మాసనం
- ఇప్పటికే పిటిషన్లను స్పీకర్ పరిష్కరించినట్టు తెలిపిన న్యాయవాది సింఘ్వీ





**హైదరాబాద్**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సుప్రీంకోర్టు విచారణ ముగించింది. బీఆర్ఎస్ పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ధర్మాసనం ప్రకటించింది. ఇప్పటికే పిటిషన్లను స్పీకర్ పరిష్కరించినట్టు న్యాయవాది సింఘ్వీ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం వెలువరించారన్న సింఘ్వీ, పెండింగ్‌లో ఉన్న ఇద్దరిపై - మిగతా3లో



## గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి
- గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోంది



## లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది

- నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు: స్పీకర్ ఓం బిర్లా
- 140 కోట్లమంది దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ
- స్పీకర్ సభా గౌరవానికి ప్రతీక అని ఓం బిర్లా వ్యాఖ్య

## చమురు ధరల ప్రకంపనలు

- భారీగా పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ
- అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు
- సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం
- తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్లు
- ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి



## విజయ్ వైపు.. ఆ ముగ్గురి చూపు

- టీవీకే అధినేత విజయ్ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ముగ్గురు నేతలు
- ఈ ముగ్గురి విజయ్‌తో కలిసి మెగా కూటమి దిశగా కసరత్తులలో ఉన్నట్టు సమాచారాలు
- విజయ్‌కు మరింత బలాన్ని ఇచ్చేందుకు పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ ఓ వైపు ,దివంగత సీఎం జె. జయలలిత నెచ్చెలి శశికళ మరోవైపు సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు
- అన్నుమణి పీఎంకే అన్నాడీఎంకే కూటమిలో చేరిన దృష్ట్యా, డీఎంకేలో తమకు అవకాశం లేక పోవడంతో ఇక విజయ్ పక్షాన నిలబడేందుకు సమత్తం



## ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు



- ఏప్రిల్ 24 వరకు కొనసాగనున్న ఒంటిపూట బడులు
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగనున్న పాఠశాలలు
- మార్చి నెల రెండో వారం ఆరంభంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల పరిస్థితి ఏమిటనే ఆందోళనకు దారితీస్తోంది.
- శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**హైదరాబాద్**

పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఒంటపూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. అనంతరం వేసని సెలవులు ప్రకటించనున్నారు. వేసని సెలవులు ముగిసిన అనంతరం జూన్ నెల నుంచి - మిగతా3లో



## పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- ప్రజలకు భయపడొద్దని చెబుతున్న మోదీనే భయపడుతున్నారు
- పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్‌పీజీ కొరతాపై నిరసలు
- ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసు కారణంగా ఆయన సభలోకి కూడా రాలేకపోతున్నారు.
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటి ప్రభావం భారత్‌పై ఎలా పడుతుందన్న అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి

## నంబర్ వన్ బ్రాడ్‌కాస్టర్‌గా

# నెట్‌ఫ్లిక్స్

- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే
- ఫ్యూచర్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం పెట్టుకుంటామంటే స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ
- నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా





**హైదరాబాద్**

నెట్‌ఫ్లిక్స్ సంస్థను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలా మంది ఇలాంటి స్టూడియో కోసం వెయిట్ చేస్తున్నారన్న ఆయన ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రతిభను నెటిప్లిక్స్? వెలికితీస్తుందని కితాబిచ్చారు. హైదరాబాద్, నెట్‌ఫ్లిక్స్‌కు దగ్గరి పోలికలు ఉన్నాయని చెప్పారు. నెట్‌ఫ్లిక్స్ టాలెంట్ ఉన్న వాళ్లకు గొప్ప అవకాశాలు కల్పిస్తుందని, ఇప్పుడు గ్లోబల్ సిటీగా హైదరాబాద్ ఎదిగిందని అన్నారు. నెట్?ఫ్లిక్స్? ఐలైన్ స్టూడియోస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, తెలుగు అగ్రనటుడు రానాతో కలిసి - మిగతా3లో

మహాన్ న్యూస్

## రెండో భార్య వేరే వ్యక్తితో.. పరువు పోతుందనే భయం.. భర్త మాస్టర్ ప్లాన్.. చివర్లో ట్విస్ట్!



మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక. ప్రతినిధి.

పెనుభూతమై ఒక వ్యక్తిని హంతకుడిగా మార్చింది. తన పరువు తీస్తోందన్న కోపంతో రెండో భార్యను, ఆమెకు సహకరిస్తున్న వ్యక్తిని అంతమొందించేందుకు ఒక వ్యాపారి వేసిన కిరాతక పన్నాగం చివరి నిమిషంలో బెడిసికొట్టింది. నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు సరైన సమయంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈనాడు కథనం ప్రకారం.. ధార్వాడ్ నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారికి మొదటి భార్య అంటే ఎంతో ఇష్టం. అయితే, ఆమెకు తీవ్రమైన అనారోగ్యం సంభవించింది. వైద్యులు కూడా ఆమె కోలుకునే అవకాశం లేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో భార్య బాగోగులు చూసుకోవడానికి, ఇంటి బాధ్యతల కోసం ఆమె సొంత చెల్లెలిని ఆ వ్యాపారి రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య అనుమతితోనే ఈ వివాహం జరిగింది. కొంతకాలం వరకు వీరి సంసారం ఎంతో అన్యోన్యంగా, సాఫీగా సాగింది. కానీ, గత కొద్ది నెలలుగా రెండో భార్య ప్రవర్తనలో అనూహ్య మార్పులు వచ్చాయి. ఆమె మరొక వ్యక్తితో సన్నిహితంగా మెలుగుతున్నట్లు భర్త గమనించాడు. దీనిపై ఆమెను పలుమార్లు హెచ్చరించాడు, పద్ధతి మార్చుకోవాలని కోరాడు. అయినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోగా, ఈ విషయం బంధువులు, స్నేహితుల వరకు వెళ్లింది. దీంతో సమాజంలో తన పరువు పోతోందని ఆ వ్యాపారి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

**హత్యకు పక్కా ప్లాన్.. బీహార్ నుంచి తుపాకీ**

భార్యను, ఆమె ప్రియుడిని ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని ఆ వ్యాపారి నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం అతను ఎవరూ ఊహించని విధంగా ప్రణాళిక సిద్ధం చేశాడు. కేవలం కత్తులతో దాడి చేస్తే దొరికిపోయే అవకాశం ఉందని భావించి, అతను నేరుగా బీహార్ వెళ్ళాడు. అక్కడ అక్రమంగా విక్రయించే దేశవాళీ పిస్టోలు, బుల్లెట్లను భారీ ధర చెల్లించి కొనుగోలు చేశాడు.

**షూటింగ్ ప్రాక్టీస్: నగరానికి తిరిగి వచ్చిన తర్వాత, ఎవరికీ**

అనుమానం రాకుండా ఉండేందుకు నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లి తుపాకీ కాల్చడం ప్రాక్టీస్ చేశాడు. లక్ష్యాన్ని ఖచ్చితంగా కొట్టేలా శిక్షణ పొందాడు. సుపారీ ముఠాల కోసం వేట: తను నేరుగా హత్య చేస్తే దొరికిపోయే ప్రమాదం ఉందని భావించి, ఈ పనిని పూర్తి చేయడానికి వృత్తిపరమైన హంతకులు లేదా సుపారీ ముఠాల కోసం పాత నేరస్థులను ఆశ్రయించాడు.

**పోలీసుల ఎంట్రీ - ప్లాన్ రివర్స్**

నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతారు. ఈ క్రమంలోనే ఒక వ్యాపారి తుపాకీతో తిరుగుతున్నాడని, సుపారీ ముఠాల కోసం ఆరా తీస్తున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు రహస్యంగా విచారణ జరిపి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను తన భార్యపై ఉన్న కోపంతోనే ఈ దారుణానికి ఒడిగట్టాలని భావించినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి దేశవాళీ పిస్టోలు, లైవ్ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

**సమాజానికి హెచ్చరిక**

ఈ ఘటన నేటి సమాజంలో పెరిగిపోతున్న క్షణికావేశాలకు అద్దం పడుతోంది. పరువు కోసం ప్రాణాలు తీయడం పరిష్కారం కాదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే జీవితం జైలు పాలవుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు న్యాయపరంగా విడాకులు తీసుకోవడం లేదా పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలే తప్ప, ఇలాంటి నేరాలకు పాల్పడకూడదని సూచిస్తున్నారు.ప్రస్తుతం పోలీసులు ఈ కేసులో లోతైన విచారణ జరుపుతున్నారు. అక్రమ ఆయుధాలు ఎక్కడి నుండి వచ్చాయి? ఇందులో ఇంకా ఎవరి ప్రమేయం ఉంది? అనే కోణంలో ఆరా తీస్తున్నారు.

## ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి సమతా ప్రకాష్ ముదిరాజ్

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 12

ఇల్లు లేని పేద లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని హౌసింగ్ ఎండి గౌతమ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మహేశ్వరం మండలం మంకాల రెవెన్యూ పరిధిలోని సర్దార్ నగర్ వద్ద నిర్మించిన రెండు పడకల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు సందర్భంగా స్థానిక నాయకురాలు కందుల సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాట్లాడి ఇంకా మిగిలిపోయిన ఇండ్లను పేద లబ్ధిదారులకు ఇవ్వవలసిందిగా కోరారు ఇందులో స్థానిక నాయకులు పూర్ణ మహేందర్ శ్రీను పూర్ణానంద గణేష్ కందుల సునీల్ బాబు మహిళలు స్థానికులు పాల్గొన్నారు

## కథలాపూర్ లో మెగా ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్



కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజున మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో ఎముకలు కంటి వైద్యులు చిన్నపిల్లల వైద్యులు జనరల్ ఫిజీషియన్ వైద్యులు స్త్రీల వైద్య నిపుణులు ప్రత్యేకంగా వైద్యం అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ వైద్యాధికారులు సింధూజ రజిత సిహెచ్ఓ వేణు సర్పంచ్ శేఖర్ ఉప సర్పంచ్ ప్రసాద్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.


# లింగాలపాడు గ్రామం లో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





ముఖ్య అతిథిగా పాల్గొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించిన డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు నందిగామ మండలం లింగాలపాడు గ్రామం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పారుపల్లి హరిబాబు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సూరా కృష్ణ, బండి నరసింహారావు, చిరుమామిళ్ల రామారావు,కూచిపూడి అశోక్, సురా వెంకట్రావు, మందడపు వెంకట్రావు, నరసింహారావు, కొండా, వల్లంకొండ వెంకీ, సూర గోపి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వేమా సురేష్ బాబు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జి

కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజారమణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆ దంపతులను వారి నివాసంలో ఆశ్వర్దించి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల,పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని మీ జంట కలకాలం ఒకరికొకరు తోడునీడగా ఉంటూ తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధిస్తూ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజకీయంలో వ్యాపార రంగంలో అగ్రస్థానంలో నిలిచి పదిమందికి చేదోడు వాదోడుగా ఉంటూ దిన దినాభివృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.

## ఘనంగా తంగడపల్లి గ్రామంలో కాజా పాషా పుట్టినరోజు వేడుకలు




చేవెళ్ల, మార్చి 12, మహాన్ న్యూస్ ప్రతినిధి.

చేవెళ్ల మండల తంగడపల్లి గ్రామంలో కాజా పాషా పుట్టినరోజు వేడుకలు , ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయన ఇంటికి అభిమానులు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు. తంగడపల్లి అనుబంధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనను సన్మానించారు. చేవెళ్ల పట్టణ ప్రజలు కూడా (ఫోన్ కాల్స్, సందేశాలు) ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తాడని నాకెంతో నమ్మకం ఉందని చెప్పారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ సర్పంచ్ పామేన రాములు ఉప సర్పంచ్ గోవర్ధన్ గోంగుపల్లి రాఘవేందర్ గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు తరలితులు పాల్గొన్నారు

## సాయిప్రియ నగర్ కాలనీలో స్థానికులతో కలిసి పర్యటించిన డిప్యూటీ కమిషనర్ శైలజ గారు, తుంగతుర్తి రవి మరియు సీనియర్ నాయకులు ...



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. ప్రతినిధి. బోడుప్పల్.

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలో ఉన్న సాయిప్రియ నగర్ కాలనీలో డిప్యూటీ కమిషనర్ శైలజ పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మరియు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డీసీ శైలజ గారు కాలనీకి వారి మున్సిపల్ సిబ్బంది తో వచ్చి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో అపరిశుభ్రమైన పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు వీధి దీపాల ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ప్రజల సమస్యలను విన్న డిప్యూటీ కమిషనర్ శైలజ గారు మాట్లాడుతూ, కాలనీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు,మంచి నీటి సరఫరా మరియు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని తెలిపారు. ప్రజా సౌకర్యాల మెరుగుదలకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, ముదిగొండ రమేష్, యసారం నాగేష్, స్ . మాధవ రెడ్డి, న్ . రవి,బీ . భాస్కర్ రెడ్డి, న్ అంజిత్ రెడ్డి, న్ . రాజ్ కుమార్,ఎం . చంద్ర శేఖర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, కే . సుమన్ రెడ్డి,బీ . బాలు,టీ .శ్రీకాంత్ రెడ్డి,పి . సిద్ధ రెడ్డి, ఏ . కమలాకర్,డి . గోవర్ధన్ రెడ్డి,పి . సంజీవ రెడ్డి,ఎం . కరుణాకర్,టీ . రవీందర్ రెడ్డి,టీ . రమేష్,దీ. అజయ్ బాబు,సందీప్ రెడ్డి ,భారత్ రెడ్డి, స్ . కరుణాకర్ రెడ్డి,డి రంజిత్ కుమార్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భర్తల పెత్తనం వద్దు'.. మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి.



గీసుకొండ: మహిళా సర్పంచ్‌ల భర్తలు పెత్తనం చేయొద్దని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్‌లకి శిక్షణ కార్యక్రమంను మండలంలోని మరియాపురంలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం కలెక్టర్ సత్య శారదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్ల ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి వారం మృతి చెందగా ఆయన ఆత్మ శాంతించాలని ఒక నిమిషం మౌనం పాటించి మాట్లాడారు. మహిళా సర్పంచ్లు ప్రోటోకాల్ విస్మరించకుండా జాగ్రత్త వహించాలి. జెనరల్ బాడీ మీటింగ్‌లలో టైం పాస్ చేయొద్దు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలి. పార్టీలతో సంబంధం లేకుండా సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి. పదవి వచ్చిందని అహంకారానికి చరిత్ర హీనులు కావొద్దని ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేదించాలని తెలిపారు. ఎంపీటీసీ స్థానం నుంచి వెనుదిరగకుండా మంత్రి స్థాయి వరకు ఎదిగానని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు అంగన్వాడీ , స్కూల్‌లను అనునిత్యం పర్యవేక్షిస్తూ భోజన మెనూను పరిశీలించాలని సూచించారు. వార్డు సభ్యులను విడదీసి పాలించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, మేయర్ గుండు సుధారాణి, ఆర్డీవో సుమ, జెడ్పీసీవో రామ్ రెడ్డి, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ లక్ష్మీ, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# బీసీల బిల్లుపై చర్చ, ప్రైవేటు బిల్లు వద్దురా రాజముద్ర ముద్దురా

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్
మహేశ్వరం మార్చ్ 12




నేడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు బిసి పొలిటికల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ యొక్క సమావేశం బాలగోని బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగినది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు వివిధ బీసీ సంఘాల నాయకులు వివిధ బీసీ సంఘాల మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు స్వాతంత్ర సమరయోధులు మరియు విద్యార్థిని విద్యార్థులు వీరందరూ పాల్గొనడం జరిగింది మరియు ఈ యొక్క సమావేశంలో నేను కూడా పాల్గొనడం జరిగింది అనగా కర్నాటి మనోహర్ మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ గౌరవ అధ్యక్షుడు మరియు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వహకులకు మరియు అన్ని సంఘాల నాయకులు అన్ని ప్రజా సంఘాలు ప్రజాప్రతినిధులు వీరందరూ కూడా హాజరై వారి వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. మరి ఈ యొక్క సమావేశ ముఖ్య ఉద్దేశం ఏమిటి అనగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాసనసభలో అటు పార్లమెంటులో బీసీల వాటా 42% విషయంలో ప్రైవేటు బిల్లు ప్రవేశపెడతామని వారు ఒక ప్రకటన చేయడం వలన ఈరోజు మేధావులు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు బాలరాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈ యొక్క సమావేశం జరగడం జరిగింది మరియు గత రెండు సంవత్సరముల నుండి బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీలను చట్టసభలలో పంపించడం కోసం ప్రతి బీసీ బిడ్డ తలుపు తట్టి భుజము తట్టి నేనున్నాను అనే భరోసానిస్తూ ముందుకు నడిపిస్తున్న మా పద్మశాలి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మా ఇంటి బిడ్డ చిరంజీవి గారికి మరియు బాలరాజు గౌడ్ గారు చిరంజీవి గారు వీరిద్దరూ ఒక బండికి ఎద్దుల వలె వలపట దాపట అనే పాత సామెత మీ ముందు నేను ఈరోజు తెలియజేస్తున్నాను మీరు ఒక రామ్ లక్ష్మణ్ వలె ఒక వలపట దాపల వలె బీసీలను మీయొక్క బుథస్కాంతాలపై మోస్తూ భరోసానిస్తూ గల్లి నుండి ఢిల్లీ వరకు కూడా మీ యొక్క ఆధ్వర్యంలో మీయొక్క గొడుగు కింద పనిచేయడానికి మేము అందరం కూడా సిద్ధంగా ఉన్నాము ముఖ్యంగా నేను అనగా కర్నాటి మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్ మా అన్నగారి వెంటనే ఉంటూ మీరు ఎక్కడ అంటే అక్కడ రావడానికి సిద్ధంగా ఉన్నాను ప్రస్తుతం నా యొక్క వయసు 71 సంవత్సరములు మరియు ఈ వయసులో కూడా బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీల బాగోగుల కోసం బీసీలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆదివాసీలకు అట్టడుగు వర్గాలకు అందరికీ కూడా సేవలు చేస్తున్న మా చిరంజీవి అన్నగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరియు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి నాయకులు బీసీ సంఘాల ప్రతినిధులు,

1. గౌరవ చిరంజీవి గారు
2. బాలగోని బాలరాజ్ గౌడ్
3. ఆ ఇలి వెంకన్న గౌడ్
4. బీసీఐఎఫ్ రాష్ట్ర నాయకులు కర్నాటి మనోహర్
5. ఎర్ర మాద వెంకన్న నేత
6. రాపోలు జ్ఞానేశ్వర్
7. బైరి శేఖర్
8. దుర్గయ్య గౌడ్
9. అంబాల నారాయణ 10. చెన్న శ్రీకాంత్
11. కీర్తి లతా గౌడ్
12. లింగేష్ యాదవ్, వీరందరూ పాల్గొన్నటువంటి ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించినటువంటి నిర్వాహకులకు మరి వచ్చిన ప్రతినిధులకు మీడియా మిత్రులకు పత్రిక సోదరులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీరు ఎక్కడో. కష్టాలు ఎక్కడో. కర్నాటి అక్కడ. కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్. మనోహర్ అనే నాలుగు అక్షరాలు. మన్కో హర్ కర్నే వాళ్ళ హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి దిస్ ఇస్ మనోహర్

# ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న పప్పు రమేష్

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్
మహేశ్వరం మార్చ్ 12



నేడు కాచిగూడ లోని భవసార భవన్ లో జరిగినటువంటి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సమావేశం ఆల్ ఇండియా అధ్యక్షులు పప్పు రమేష్ గారు అధ్యక్షులు అఖిలభారత వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగింది అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మరి ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా మా పద్మశాలి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మా ఇంటి బిడ్డ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు వీరితో పాటు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పసలాది సబిత గారు మరియు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ మరియు తెలంగాణ అధ్యక్షులు భాష బత్తిని రాజేశం మరి వీరితోపాటు గవ్వల శంకర్ భోగం లక్ష్మీనారాయణ రాపోలు జ్ఞానేశ్వర్ చెరుకు స్వామి రాపోలు జగన్ వనం శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నటువంటి ఈ యొక్క సమావేశం అత్యంత వైభవంగా మరియు భారతదేశం నుండి మన నేత బిడ్డలు చేనేత బిడ్డలు పద్మశాలి బిడ్డలు అందరు కూడా పాల్గొన్నారు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను గర్విస్తున్నాను హర్షిస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఈ యొక్క కార్యక్రమంలో నేను అనగా కర్నాటి మనోహర్ ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ గౌరవ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వాహకులు నా తమ్ముడు గడ్డం వెంకన్న గారు మరియు అన్ని ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి నా నేత కార్మికులు చేనేత కార్మికులు నేత సమాజం చేనేత సమాజం పద్మశాలి సమాజం మరియు ఉపకులాలు అందరు కూడా పాల్గొన్నటువంటి ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినటువంటి నిర్వాహకులు చోళ రాజేశ్వర్ మరియు భాషా బత్తిని రాజేశం మరియు గడ్డం వెంకన్న మరియు రాపోలు జగన్ గారు మీరు సీనియర్ నాయకులు వీరు మన నేత సమాజానికి చేనేత సమాజానికి భీష్మచార్యులు అని చెప్పడానికి గర్విస్తున్నాను హర్షిస్తున్నాను ఆనందిస్తున్నాను సంతోషం వ్యక్తపరుస్తాముున మరియు ఈ యొక్క ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ను భారత దేశంలో ఉన్నటువంటి ప్రతి రాష్ట్రానికి ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి ప్రతి జిల్లాకు విస్తరించి మన నేత కార్మికులకు చేనేత కార్మికులకు చేయూతనిచ్చి మరియు మనము నేసిన నేతకు గిట్టుబాటు ధర రాక నా నేత కార్మికులు నా చేనేత కార్మికులు వారు ఉరి తంబాలకు వేలాడుతున్నారు అప్పులపాలై అప్పులు చెల్లించే దిక్కు లేక మరియు నూలు ధర ఆకాశాన్నింటింది జీఎస్టీ పెరిగింది అన్ని పెరిగినా కూడా మన నేతకు ధర లేక వందలాది మంది నా నేత కార్మికులు నా చేనేత కార్మికులు ప్రతిరోజు ఏదో ఒక ఊరిలో మందు డబ్బుకు మరియు ఉరి తాళ్ళకు వేలాడుతున్న నా జాతిని నా నేతను మనమందరం కూడా కాపాడాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అనే నాలుగు అక్షరాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుచేసి ప్రగతిని సాధిద్దాం.

మహాన్ న్యూస్ మార్చ్ 12 నిర్మల్ జిల్లా.




నిర్మల్ లోని తిరుమల గార్డెన్స్ లో గురువారం నాడు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ముధోల్ పవార్ రామారావు పటేల్ .ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. జ్యోతిని వెలిగించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో గ్రామాలలో పట్టణాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న పైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని .గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర ముదోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ. గ్రామంలోని సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు. భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్. ఆర్డీఓ రత్నకళ్యాణి. నిర్మల్ మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య. అప్పాల గణేష్ చక్రవర్తి. భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి.జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ. డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక. గ్రామ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్ లు. ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. ప్రతినిధి.

71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం

వ్యవసాయ బావు లు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 7 మంది నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టైన నిందితులు

సిరిగిరి ప్రసాద్ (26) -- తారకరామా కాలనీ, ఓదెల గ్రామం, పెద్దపల్లి జిల్లా
మోతే రాజు (25) -- భగత్ సింగ్ నగర్, చున్నంబట్టి కాలనీ, మంచిర్యాల
టేకు నవీన్ -- ప్రగతి నగర్, ఎన్టిపిసి, గోదావరిఖని
మోటం తిరుపతి -- గాంధీ నగర్, మంచిర్యాల టౌన్
వారణాసి లక్ష్మణ్ (26) -- ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల
మోటం నరేష్ (25) -- గాంధీనగర్, మంచిర్యాల
వస్తం భీమేష్ (28) -- భగత్ సింగ్ నగర్, మంచిర్యాల

దొంగతనాలకు పాల్పడిన విధానం

పోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు మరియు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైంది.

గత నేర చరిత్ర

నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

మొత్తం 71 మోటార్ల దొంగతనం

దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది.

ప్రత్యేక బృందాల దర్యాప్తు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ. సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ మరియు కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులకు అభినందనలు

ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ ా×ాూ మొహమ్మద్ సల్మాన్ పాషా, ా× శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ దిలీప్ మరియు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

# నేటి అంశం: తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు ఉందా? చట్టం ఏం చెబుతోంది?

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. ప్రతినిధి.




పూర్వకాలంలో తండ్రి ఆస్తి కేవలం కొడుకులకే చెందుతుందనే భావన ఉండేది. కానీ,భారత అత్యున్నత న్యాయస్థానం మరియు సవరించిన చట్టాలు దీనిపై స్పష్టమైన తీర్పునిచ్చాయి. హిందూ వారసత్వ చట్టం (2005 సవరణ):2005 సెప్టెంబర్ 9 నుండి అమల్లోకి వచ్చిన సవరణ ప్రకారం,తండ్రి యొక్క పూర్వీకుల ఆస్తిలో (అన్సస్ట్రాల్ ప్రాపర్టీ ) కొడుకులతో పాటు కూతుళ్లకు కూడా సమానమైన హక్కు (కాపార్సెనర్ ) ఉంటుంది.

సుప్రీంకోర్టు తీర్పు (వినీత శర్మ ఝువ):2020లో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిస్తూ..తండ్రి 2005 కంటే ముందే మరణించినా సరే, కూతుళ్లకు ఆస్తిలో సమాన హక్కు ఉంటుందని స్పష్టం చేసింది."కూతురు అంటే జీవితాంతం కూతురే" అని కోర్టు పేర్కొంది.

స్వయార్జిత ఆస్తి ( ప్రాపర్టీ ):తండ్రి తన స్వశక్తితో సంపాదించిన ఆస్తి అయితే,ఆయన బతికి ఉన్నంత కాలం ఎవరికైనా ఇచ్చే అధికారం ఆయనకు ఉంటుంది. ఒకవేళ ఆయన విల్లు (ఔఅశ్రీశ్రీ) రాయకుండా మరణిస్తే,ఆ ఆస్తిలో కొడుకులతో పాటు కూతుళ్లకు కూడా సమాన వాటా వస్తుంది.

మీరు చేయాల్సినవి (ుష్ట్రవ ాశీశ్రీబ్ఆశీఅ):

వివాహంతో సంబంధం లేదు:కూతురికి పెళ్లయిందా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఆస్తిలో హక్కు ఉంటుంది.కట్నం ఇచ్చారు కాబట్టి ఆస్తి ఇవ్వనక్కర్లేదు అనేది చట్టరీత్యా చెల్లదు. భాగ పరిష్కార పత్రం (పార్టీషన్ డీడ్ ):ఆస్తి పంపకాలు జరిగేటప్పుడు కూతుళ్ల సంతకం తప్పనిసరి.వారి అనుమతి లేకుండా పూర్వీకుల ఆస్తిని అమ్మడం లేదా పంపకాలు చేయడం చట్టవిరుద్ధం. హక్కు వదులుకోవడం (రిలీంక్విష్మెంట్ డీడ్ ):ఒకవేళ కూతురు తన స్వచ్ఛందంగా ఆస్తి వద్దనుకుంటే,రిజిస్టర్ ఆఫీసులో 'హక్కు వదులుకోలు పత్రం'పై సంతకం చేయాల్సి ఉంటుంది. కోర్టును ఆశ్రయించడం: అన్నదమ్ములు ఆస్తిలో వాటా ఇవ్వకపోతే,సివిల్ కోర్టులో 'పార్టీన్ సూట్ ' వేసి మీ హక్కును సాధించుకోవచ్చు. న్యాయ సలహాలు - అవగాహన కోసం మాత్రమే.

మహాన్ న్యూస్

# డ్రగ్స్‌పై వ్యతిరేక ర్యాలీ విజయవంతం



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఇంచార్జి నందిగామ నియోజకవర్గం కంచికచర్ల. నేటి యువత మత్తు పదార్థాలను అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు పేర్కొన్నారు. వై బ్రాంట్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో నందిగామ నియోజకవర్గ కోఆర్డినేటర్స్ జిల్లేపల్లి బుజ్జిబాబు మంద పుల్లమ్మ వారి ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ జాతీయ రహదారిపై డ్రగ్స్ పైవ్యతిరేక ర్యాలీ ని పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంచికచర్ల నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి బాబు పి ట్ల శ్రీదేవి నందిగామ రూరల్ సీఐ చవాన్ కంచికచర్ల ప్రొబిషన్ సిఐ అశ్రుపునీషాబేగం ప్రభుత్వ వైద్యాధికారిణి మాధురి విజయవాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు వేమవెంకట్రావు మీడియా అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు జనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు ఎస్ఐలు విశ్వనాథ్ నరేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు విచ్చేసిన కోగంటి బాబు మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ఉండాల్సిన నేటి యువత డ్రగ్స్ భారీ నాపడి తమ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా చేసుకుంటే మీ కుటుంబ గౌరవం పోతుందని అందువల్ల డ్రగ్సును వీడని నాడాలని కోగంటి యువతకు హితవు పలికారు. నందిగామ రూరల్ సిఐ చవాన్ మాట్లాడుతూ యువతలోచైతన్యంపెరిగితేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. డ్రగ్స్ పట్ల యువత మొగ్గు చూపితే వారి జీవితాలు చీకటి మయంగా మారడమే కాక జైలు జీవితాలను అనుభవించాల్సి వస్తుందనిసిఐ అన్నారు. అందుకు ప్రతి ఒక్క యువతడ్రగ్స్ పట్ల అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. కంచికచర్ల ప్రొబిషన్ సిఐ అశ్రు నిషా బేగం మాట్లాడుతూ డ్రగ్స్ ఒక క్షణిత మత్తు పదార్థమే ఇస్తుందని కానీ జీవితాంతం బాధను మిగులుస్తుందని హెచ్చరించారు. ఏఎంసి నందిగామ చైర్మన్ పిట్ల శ్రీదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి చదువు వంటి సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులు పై ఉందన్నారు. విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్న వయసు నుంచి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని విద్యతో పాటు మానవ విలువలు సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ప్రతి పాఠశాల నందు నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మీడియా అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాల పై అలవాటు పడి తే వారి పరిస్థితి చాలా ప్రమాదకరంగా మారుతుందన్నారు. ఆ తర్వాత కుటుంబానికి సమాజానికి ఎంతో చెడు వాటిల్లుతుందని అని తెలిపారు. అందుకేడ్రగ్స్ కు అడ్డుకట్ట వేసి నేటి యువతను కాపాడుకుందామని గంగిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఈ ర్యాలీ నందు విద్యార్థిని విద్యార్థులు ఫ్లెక్ కార్డ్స్ తో పాటు100 అడుగుల జాతీయ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించడం విశేషం ఈ ర్యాలీ నెహ్రూ సెంటర్ నుంచి బయలుదేరి సెంట్రల్ బ్యాంకు వరకు వెళ్లి ఆల్ఫా హోటల్ జాతీయ రహదారిపై విద్యార్థిని విద్యార్థులు 100 అడుగుల జాతీయ త్రివర్ణ పతాకంతోమానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని నరసింహారావు పొట్లూరి రాఘవ(నాని) మల్నేడి వాసు మండల టిడిపి ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్.బుడ్డి సూర్య ప్రకాష్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ కోపూరు ఫణిపుల్లగూర బాబు వాసు బర్రె నన్నపనేని వెంకటేశ్వరరావు కృష్ణ కంచి చర్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు దోప్పలపూడి ప్రభాకర్ నగరికంటి ఏసోబు బాణావత్ సైదులు ఓర్సు రాజేష్ ఏఎన్ఎం ఆశ వర్కర్ తో పాటుఏకత్వ అక్షర చైతన్య కాలేజీ విజయ రాణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# కావురి సాంబశివరావు కి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పిస్తూన్న కర్నాటి మనోహర్

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్
మహేశ్వరం మార్చ్ 12



మాజీ కేంద్ర జోలి శాఖ మాత్యులు స్వర్గీయ కావూరి సాంబశివ రావు గారు నిన్న అనగా, 11,3,2026, రోజున ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఒక హాస్పటల్లో తుది శ్వాస విడిచారని తెలిసి దిబ్భాంతి వ్యక్త పరుస్తా ఉన్నాను నివాళులర్పిస్తా ఉన్నాను వీరు పార్లమెంటు సభ్యులుగా అనేక దఫాలు కేంద్రంలోని పార్లమెంటుకు ఎన్నికయ్యారని తెలియపరుస్తా ఉన్నాను మరియు వీరి యొక్క జననం, 1,10,1943, రోజున జన్మించిన మరియు వీరి యొక్క మరణము, 11,3,2026, రోజున తీవ్ర అనారోగ్యానికి గురై ఒక హాస్పటల్లో మరణించినాడని తెలిసింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక భారతీయ రాజకీయవేత్త మరియు ఇంజనీర్ మరియు పారిశ్రామికవేత్త వీరి యొక్క జన్మస్థలం ఏలూరు మద్రాస్ ప్రావిన్స్ బ్రిటిష్ ఇండియా వీరు హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో నిన్న మరణించారని తెలిసింది వీరి యొక్క పార్టీ భారతీయ జనతా పార్టీ 2014 నుండి భారత రాజకీయాలలో ఉండినాడు ఇతర పార్టీలు అనుబంధాలు 1984 నుండి 2014 వరకు బిజెపిలో కొనసాగిన వీరు మరియు వీరి యొక్క భాగస్వామి హేమలత సంతానం ఒక కుమారుడు ఇద్దరు కూతుళ్లు విద్య, ఎన్ఐటి వరంగల్ లో, 16,9,2006, నాటికి వీరు కేంద్రంలో మంత్రి పదవులు నిర్వహించారు వీరు, 17,6,2013, నుండి యూపీఏ ప్రభుత్వంలో భారతదేశం తరపున క్యాబినెట్ హోదాలో జౌళి శాఖ మంత్రిగా ఉన్నారు. 2014 ఆంధ్రప్రదేశ్ విభజన కు వ్యతిరేకిస్తూ రావు గారు మంత్రి పదవికి రాజీనామా చేసినారు జీవిత ప్రారంభం రావు గారు ఆంధ్రప్రదేశ్లోని కృష్ణాజిల్లా దోస వాడ గ్రామంలో జన్మించినారు వీరి యొక్క తండ్రి స్వర్గీయ రాఘవయ్య గారు ఆయన వరంగల్ లోని ఎన్ఐటిలో చదువుకున్నారు ఆయన భారతదేశంలోని ఎనిమిదవ తొమ్మిదవ 12వ 14వ మరియు 15వ లోకసభ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినారు మరియు 2014 మే 1న చేరిన బిజెపి పార్టీ సభ్యులు ఒకప్పుడు ఆయన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శాశ్వత ఆహ్వానితులుగా ఉన్నారు గతంలో ఆయన ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం లోకసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినారు కావూరి పౌర నిర్మాణం మరియు ఆరోగ్య సంరక్షణ రంగాలలో వ్యాపార వ్యవస్థాపకులు ఆయన ఐదుసార్లు భారత పార్లమెంటుకు ఎన్నికయ్యారు మరియు పార్లమెంటు కమిటీ సభ్యులుగాను కొనసాగినారు 17 6 2013 న కేంద్ర జౌళి శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినారు 28 4 2014 ఆయన భారతీయ కాంగ్రెస్కు రాజీనామా చేసి బిజెపిలో చేరాలని ఆయన నిర్ణయం ప్రకటించారు ఒక నెల ముందు ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును నిరసిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినారు భారత జాతీయ కాంగ్రెస్ టికెట్ పై లోకసభ ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రకటించారు మరియు పార్లమెంటు ఎన్నికై పార్లమెంటులో జౌళి శాఖ మాత్యులుగా పదవులు నిర్వహించి జౌళి శాఖ అంటే అది మా శాఖనే ఎంతోమంది పద్మశాలీలకు నేత కార్మికులకు చేనేత కార్మికులకు ఎంతో మందికి చేయూతనిచ్చిన కావూరి సాంబశివరావు గారు నేడు శాశ్వతంగా మన అందరి నుండి దూరమైన సందర్భంగా మరొక్కసారి నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు, మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, కె ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మరియు నాలుగు అక్షరాల మనోహర్, మన్కో హర్ కర్నే వా లా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి దిస్ ఇస్ మనోహర్


## పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ కీసీఆర్ నగర్ ఫేజ్--2లో నా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాము.

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. ప్రతినిధి.

ఇదే సందర్భంగా మైనారిటీ సోదరులకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో టెంట్ హౌస్‌ను ఏర్పాటు చేయడం, అలాగే డబుల్ బెడ్‌రూమ్ వాసుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగింది. సోదరభావం, సామాజిక ఐక్యత మరియు మహిళా సాధికారత సందేశంతో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు గారు, ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు, మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారు, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు, వైస్ చైర్మన్ శ్రీ రాములు గౌడ్ గారు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీ దేవేందర్ యాదవ్ గారు, మరియు మాజీ కౌన్సిలర్లు, పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొనడం జరిగింది. తదితర గౌరవనీయ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భారీ సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ మండలం లింగాలపాడు గ్రామం లో వెలగా పుల్లయ్య గారి కుమారుడు గోపినాథ్ వివాహ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు..

## వేమా సురేష్ గారి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం లో పార్టీ పట్టణ అధ్యక్షులు వేమా సురేష్ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి నివాసంలో, నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు వారి దంపతులను ఆశీర్వదించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో కంచికచర్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దుబ్బాకలో త్వరలో

**జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంది దుబ్బాక గడ్డపై జనసేన పార్టీ జెండా రెపరెపలాడుతుంది మారోజు లక్ష్మణాచారి**

మహాన్ న్యూస్,దుబ్బాక:మర్చి 12:



సిద్దిపేట జిల్లామాజీ బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి పర్స. రవీందర్ ముదిరాజ్ జనసేన పార్టీలో దుబ్బాక లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్చార్జి శంకర్ గౌడ్ హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో పర్స రవీందర్ కి శాలువా కప్పి సన్మానించి పార్టీలోకి గౌరవంగా ఆహ్వానించారు.అనంతరం రవీందర్, మారోజు లక్షణ చారి లు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతర పోరు సాగిస్తున్న జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ , యువతి, యువకులు ,కార్మికులు, జనసేన పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో దుబ్బాక లో నిర్వహించే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ కథలు రావాలని జనసైనికులుగా ప్రజా సమస్యలే పరిష్కార దిశగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలన్నారు రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో దుబ్బాక జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డోదర్న కస్టర్ కు విధులు నిర్వహించిన వ్యవసాయ విస్తీని అధికారి కావాలి




మహన్ న్యూస్ మార్చ్ 12 నిర్మల్ జిల్లా ముదోల్ నియోజకవర్గం కుబీర్ మండలంలోని డోదర్న క్లస్టర్ లో వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా జగదీశ్వర్ విధులు నిర్వహించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి జగదీశ్వర్ కు ఎడ్ బీడ్ కు బదిలీ అయినది.డోదర్న సిరిపల్లి. ఫకీర్ నాయక్ తండ లోని గ్రామాల రైతులకు అందుబాటులో ఉండి రైతుల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే వ్యవసాయ విస్తీని అధికారి జగదీశ్వర్ బదిలీ ఎడ్ బీడ్ కు బదిలీ కావటంతో . సిరిపల్లి గ్రామ రైతులు సర్పంచ్ సమక్షంలో తీర్మానం చేసి వ్యవసాయ విస్తీని అధికారి జగదీశ్వర్ ఎడ్ బీడ్ నుంచి డోదర్న క్లస్లర్ కు బదిలీ చేయాలని కోరారు. డోదర్న క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా విధులు నిర్వహించిన జగదీశ్వర్ ఎడ్ బీడ్ గ్రామానికి బదిలీ అయినాడు. సిరిపల్లి గ్రామా రైతులు ఎడ్ బీడ్ గ్రామానికి బదిలీ అయినా వ్యవసాయ విస్తీర్ణ అధికారి జగదీశ్వర్ ను డోదర్న క్లస్టర్ బదిలీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551